అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 26 డిసెంబర్ 2025 పేజీలు : 04

మైసూర్ ఎంపీతో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ భేటీ

మైసూర్ ఎంపీ, కామా ఎమ్మెల్యే తో కలిసిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు

అనంతపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పార్లమెంటరీ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి గురువారం కర్ణాటకలోని మైసూర్ ప్రాంతంలో పర్యటించారు. వడియార్ రాజవంశానికి చెందిన రాజవంశస్థులు, సహచర ఎంపీ, మైసూరు పార్లమెంట్ సభ్యులు యదువీర్ కృష్ణదత్త చామరాజ వడియార్‌ను, మైసూరు నగర-కృష్ణరాజ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ఎస్.శ్రీవాత్సవ్‌ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలు చర్చించుకున్నారు.

అనంతలో పెరుగుతున్న కబ్జాలను కట్టడి చేయండి

సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు

అనంతపురం సిటీ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు సంబంధించిన ఆస్తులను టార్గెట్ చేస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారని సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు విమర్శించారు. నగరంలోని శారద నగర్‌లో కనకదుర్గమ్మకు చెందిన ఇంటిని కొంత మంది అధికార పార్టీకి చెందిన వారు కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బాధితులు సాయి మనోహర్‌తో కలిసి సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శి రమణలు గురువా రం డిఎస్పీని కలిశారు. అనంతరం బాధితులతో కలిసి వారు విలేకర్లతో మాట్లాడుతూ.. నగరంలోని శారద నగర్‌లో ప్రధాన రోడ్డు పక్కన 1989లో కనకదుర్గమ్మ అనే సత్యసాయి కళాశాల అధ్యాపకురాలు ఆరు సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేశారన్నారు. అయితే గత నెల 3న రాజమండ్రి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కనకదుర్గమ్మతోపాటు ఆమె పిల్లలు మృతి చెందారన్నారు. అప్పటి నుంచి ఆ ఇంటిపై కన్నేసిన కొంత మంది కబ్జా దారులు శకుంతల అనే ఆమెకు కనకదుర్గమ్మ ఆస్తులు దారాదత్తం చేసినట్లు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించారన్నారు. తిరిగి శేఖర్ పేరిట జిపిఎ చేయించి రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమంగా రిజిస్ట్రర్ సైతం చేయించారన్నారు. ఈ నెల 21న సాయి మనోహర్ ఇంటిని శుభ్ర పరిచేందుకు వెళ్లగా కొంత మంది రౌడీ మూకలు ఇంటి ముందు ఉన్న సిసి కెమెరాలనుపగలగొట్టడంతోపాటు విద్యుత్ మీటర్లను పగలగొట్టి బీబత్సం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిననాటి నుంచి ప్రజలకు సంబంధించిన ఆస్తులను టార్గెట్ చేసి కోట్లు

విలేకర్లతో మాట్లాడుతున్న సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు

విలువ చేసే ఆస్తులను కాజేయాలని, టిడిపికి చెందిన కొంత మంది ముఠా సభ్యులు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు ప్రభుత్వం గురించి గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ అనంతపురం నగరంలో జరుగుతున్న కబ్జాలు దాడులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. బాధితు లకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని వారు పేర్కొన్నారు. కార్యక్రమం లో ఏఐవైఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, నగర కార్యవర్గ సభ్యులు అలీపీరా, మాజీ కార్పోరేటర్ ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆగిపోయిన నాడు-నేడు పనులు..

పూర్తికాని తరగతి గదులు..!

-ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు తప్పని ఇబ్బందులు
-మంజూరైన రూ.1.14 కోట్లలో సగం పనులు కూడా జరుగని దుస్థితి
-పనులు ఆగిపోయి దాదాపు రెండేళ్ళు కావస్తున్నా పట్టించుకునేవారే కరువు
-ఒకేషనల్ గదుల స్థానంలో కొత్తగా జీ ప్లస్ వన్ గదులకై ప్రతిపాదనలు

ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో అర్ధాంతరంగా ఆగిపోయిన ఓకేషనల్ తరగతి గదుల మరమ్మతుల దృశ్యాలు

ఉరవకొండ, డిసెంబరు 25 ప్రభాతవార్త

పట్టణ నడిబొడ్డులోని ఎస్.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు ఆగిపోయాయి. దాదాపు రెండేళ్ళుగా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారగా పనులు పూర్తీ చేయడంపై ప్రస్తుత ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో తరగతి గదుల నిర్మాణం పూర్తీకాక విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. తరగతి గదుల కొరతను తీర్చి విద్యార్థులకు మౌళిక వసుతులు మెరుగుపర్చేందుకుగాను 1.14 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 2023 అక్టోబర్‌లో ఆధునికీకరణ పనులు ప్రారంభంకాగా ఒక షెడ్డు, చిన్నపాటి రిపేర్లు తప్ప ప్రధానమైన పనులేవీ పూర్తీ కాకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

వివరాల్లో వెళితే... వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రెండవ విడతలో పాఠశాలలతోపాటు కళాశాలల్లో

ఆగిపోయిన మరుగుదొడ్ల నిర్మాణం

నూ నాడు-నేడు పనులు చేపట్టింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలోనే ప్రస్తుతం బాలికల జూనియర్ కళాశాలను ప్రత్యేకంగా నిర్వహిస్తుండటంతో గదుల కొరత ఏర్పడి విద్యార్థులు చెట్ల కింద చదువుకోవాల్సిన పరిస్థితులు ఏర్పాడ్డాయి. దీంతో ప్రభుత్వం కళాశాలకు 1.14 కోట్ల రూపాయలు మంజూరు చేయగా గత 2023 అక్టోబర్‌లో పనులు ప్రారంభమైన విషయం తెలిసిందే. పాత హాస్టల్ భవనాల (ప్రస్తుతం వాటికి మరమ్మతులు చేయించి తరగతి గదులుగా వినియోగిస్తున్నారు) ముందు వరండాలో షెడ్డు ఏర్పాటు చేయగా ఆ షెడ్డునే తరగతి గదిగా మార్చి విద్యార్థులకు చదువు చెప్పాల్సి వస్తోంది. ఒకేషనల్ విద్యార్థులకు చెందిన తరగతి గదుల పైకప్పు, గొడలు పూర్తీగా శిథిలంకాగా వాటిని తొలగించగా ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడంతో మోండి గోడలు దర్శనమిస్తున్నాయి. విద్యార్థుల కోసం నిర్మిస్తున్న వాష్ రూమ్‌ల (మురుగుదొడ్లు) నిర్మాణం సైతం పూర్తీ కాకపోవడంతో ఇబ్బందులు తప్పడంలేదు. ఒక్క పుస్తకం కూడా లేని గ్రంధాలయంకు మాత్రం మైనర్ రిపేర్లు చేసి కనీసం పెయింటింగ్ కూడా చేయకుండా వదిలేశారు. పైకప్పు తొలగించిన ఒకేషనల్ తరగతి గదులను పూర్తీగా తొలగించి జీ ప్లస్ వన్ గదులను నిర్మించడానికి గత ఏడాది ప్రతిపాదనలు పంపగా నేటికీ పనులు మంజూరు కాలేదు. ప్రభుత్వం అసంపూర్తీగా ఉన్న పనులను పూర్తీ చేసి విద్యార్థులకు ఇబ్బందులు తొలగించడానికి చర్యలు చేపట్టాల్సి ఉంది.

హిందువులపై హింసాకాండను ఐరాస అడ్డుకోవాలి

బంగ్లాదేశ్ దిష్టిబొమ్మ దగ్ధం

అంబేద్కర్ సర్కిల్లో ధర్నా దృశ్యం

హిందూపురం డిసెంబర్ 25 ప్రభాతవార్త

దుష్ట పాకిస్తాన్ అండతో బంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని అక్కడ మైనారిటీ హిందువులపై హింసకాండ, అరాచకాలు జరుగుతున్నందున ప్రపంచ దేశాలు ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ఈ దురాగతాన్ని అడ్డుకోవాలని కోరుతూ హిందూపురంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, హిందూ సంఘాల ఐక్యవేదిక నేతృతంలో భారీ ర్యాలీ జరిగింది. గురువారం సాయంత్రం స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ నుంచి మెయిన్ బజార్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ప్రదర్శన కొనసాగింది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ అంజలి, సీనియర్ నేత చారుకీర్తి తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. బంగ్లాదేశ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా సిఐలు రాజగోపాల్ నాయుడు, కరీం అడ్డుకున్నారు. దీంతో హిందూ సంఘ నాయకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. బంగ్లాదేశ్ లో హిందువుల ను నడిరోడ్డులో వేలాడదీసి నిప్పు పెట్టి చంపేస్తే శత్రుదేశం దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నిస్తే మీరు ఎందుకు అడ్డుకుంటున్నారని వారు నిలదీశారు. తదుపరి పట్టుబట్టి బంగ్లాదేశ్ దిష్టిబొమ్మను తగలబెట్టారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సురువు రామాంజనేయులు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి, జనసేన నిమ్మకాయల రాము, వి.హెచ్.పి. జిల్లా కార్యదర్శి నరేంద్ర, భారతి, మహిళా నాయకురాళ్ళు, తదితరులు పెద్ద

బంగ్లాదేశ్ దిష్టిబొమ్మ దగ్ధం

సంఖ్యలో తరలివచ్చి నిరసనలో పాల్గొన్నారు.

యేసుక్రీస్తు జననం ప్రపంచశాంతికి సందేశం

- సర్వ మానవాళి అందుకు కృషి చేయాలి - పాస్టర్లకు సంవత్సరంకు రూ.60,000 మంజూరు చేసిన సీఎం చంద్రబాబు - బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

సి అండ్ ఐ జి చర్చిలో కేక్ కట్ చేస్తున్న మంత్రి సవిత

పెనుకొండ డిసెంబర్ 25 (ప్రభాతవార్త)

క్రీస్తు జననం ప్రపంచశాంతికి సందేశం సర్వమానవాళి అందుకు కృషి చేయాలని, ఏసుక్రీస్తు చూపిన మార్గం ప్రేమ,దయ, కరుణ, శాంతి,సహనంతో ప్రజలు మెలగాలని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత తెలిపారు.గురువారం క్రిస్మస్ సందర్భంగా పట్టణంలోని సి అండ్ ఐ జి, బైబిల్ మిషన్ చర్చ్ లలో జరిగిన ప్రార్థనల్లో మంత్రి సవిత పాల్గొని పాస్టర్ ఫ్రాన్సిస్,క్రిస్టియన్ సంఘ సభ్యులు జాన్ ప్రయనాథ్ , ఆంధ్రూన్,క్రిస్టఫర్, గోపాల్, టిడిపి నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్టియన్ సమాజానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బైబిల్ మిషన్ చర్చి నందు జరిగిన ప్రార్థనల్లో పాస్టర్ రెవ సుధాకర్ తో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి చర్చిలోని పాస్టర్ కు, క్రిస్టియన్ సమాజానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్ సుధాకర్ మంత్రి సవితమ్మ చేత బైబిల్ వాక్యాలు చదివించి ఆశీర్వదించారు.ఈసందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ పాస్టర్లకు గౌరవ వేతనంగా నెలకురూ.5000/ ప్రకారం సంవత్సరమునకు 60వేల రూపాయలు మంజూరు చేసి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట ఇచ్చిన 24గంటలలో నిధులు విడుదలచేసి దైవదూతలైన పాస్టర్లను గౌరవించి తనగొప్పతనాన్ని చాటుకున్నారని తెలిపారు.పాస్టర్లు, క్రిస్టియన్ సోదరులు గత ఎన్నికలలో తనను బలపరిచి అత్యధిక మెజార్టీ సాధించేందుకు సహాయపడ్డారని మీమేలు మరువలేనని తెలిపారు.మళ్లీ మళ్లీ తెలుగుదేశం పార్టీని ఆదరించి చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తే ఈరాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఈసందర్భంగా మంత్రి సవితను పాస్టర్ రేవసుధాకర్ దంపతులు క్రిస్టియన్‌పద్ధతులలో ఘనంగాసన్మానించారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణఅధ్యక్షులు శ్రీరాములు,టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ,టిడిపి నాయకులు త్రివేంద్రనాయుడు, రామలింగ,కురుబ నంజుండ,షమీ,బండలనూరు, చంద్రకాంతమ్మ, లక్ష్మీదేవి, అనసూయమ్మ, జనసేన నాయకురాలు శ్రీదేవి, క్రిస్టియన్ సోదరులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కేక్ కట్ చేసి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు - జిల్లా ఎస్పీ పి.జగదీష్

పోలీస్ హెడ్ కోర్స్‌లో క్రిస్మస్ వేడుకలు

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 25 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో క్రిస్మస్ పర్వదినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని చర్చిలో జిల్లా ఎస్పీ పి. జగదీష్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు మరియు పోలీసు అధికారులు, సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులు అంకితభావంతో పనిచేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఆర్ ఐ లు పవన్ కుమార్, చర్చి కమిటీ సభ్యులు సి.ఐ సుబ్బరాయుడు, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ , కానిస్టేబుళ్లు ఈశ్వర్ , ప్రవీణ్ , రాజారత్నం, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్ , ఫాస్టర్ వినోద్ కుమార్, పాల్గొన్నారు.

బెస్ట్ యూనివర్సిటీలో...35 కాలేజీల విద్యార్థులతో క్రీడా పోటీలు

- యూనివర్సిటీ స్పార్క్...ఒక గొప్ప విజయం - హాజరైన యూనివర్సిటీ చైర్మన్ భరత్‌వాల్‌మీనా - ముఖ్యఅతిథిగా హాజరైన నటుడు...అబ్బా టీవీ హరిప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు , క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు , జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్

గోరంట్ల, డిసెంబర్ 25 ప్రభాతవార్త

భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ జాతీయస్థాయి విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆవరణలో గురువారం ఆస్ట్రో 2025 కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించారు. యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటకలోని 35 కళాశాలల నుండి వచ్చిన విద్యార్థుల భాగస్వామ్యంతో వాలీబాల్, త్రో బాల్, టగ్ ఆఫ్ వార్, క్రికెట్, ఫేస్ పెయింటింగ్, డ్యాన్స్ మరియు టెక్నికల్ క్విజ్ వంటి క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇందులో భాగంగా ఛైర్మన్ భరత్‌లాల్‌మీనా విద్యార్థులు క్రీడల్లో రాణించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఈఒ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథి డాక్టర్ హరి ప్రసాద్ (అబ్బా టీవీ) హాజరై ఎంటర్‌టైన్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం క్రీడా పోటీల్లో విజేతలకు 1 లక్ష రూపాయల నగదు బహుమతులు మరియు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

భూగర్భ మురుగునీటి వ్యవస్థకు శ్రీకారం

- అదానీ ఆధ్వర్యంలో రూ.44.19 లక్షల వ్యయం - సీఎస్ఆర్‌లో భాగంగా సజ్జలదిన్నెకు సౌలభ్యం

తాడిపత్రి,డిసెంబరు25,ప్రభాతవార్తః

తాడిపత్రి మండల పరిధిలోని సజ్జలదిన్నెలో భూగర్భ మురుగునీటి వ్యవస్థకు అదానీ సిమెంట్స్ గురువారం శ్రీకారం చుట్టింది.అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.44.19 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ వ్యవస్థకు నిర్వహించిన భూమిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్పోరేటివ్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) లో భాగంగా అదానీ సిమెంట్స్ కర్మాగారం పరిధిలో ఉన్న సజ్జలదిన్నె గ్రామానికి ఈ సౌలభ్యం కల్పిస్తున్నట్లు అదానీ సిమెంట్స్ అధికారులు తెలిపారు.జాతీయ రహదారి పక్కనే ఉన్న సజ్జలదిన్నె గ్రామంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ కూడా అందుబాటులోకి రావడంతో అభివృద్ధి మరింత చేరువైనట్లేనని, అదానీ సిమెంట్స్ యాజమాన్యం తమ సామాజిక బాధ్యతగా ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. తమ అదానీ సిమెంట్స్ కంపెనీకి ప్రవేశ మార్గంలో ఉన్న సజ్జలదిన్నె గ్రామ ప్రజల సౌకర్యం కోసం ఈ భూగర్భ మురుగునీటి వ్యవస్థను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తెస్తామని అదానీ సిమెంట్స్ మాన్యుఫాక్షరింగ్ ఇంటిగ్రేషన్ సౌత్-2 హెడ్ అంకుర్ అగర్వాల్ అన్నారు. తాడిపత్రి పట్టణం తర్వాత తమ గ్రామంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ అందుబాటులోకి రావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోయరెడ్డిపల్లి అదానీ ప్లాంట్

భూమి పూజలో ఎమ్మెల్యేతో పాటు పాల్గొన్న అదానీ అధికారులు

హెడ్ వెంకటస్వామి, అదానీ ఫౌండేషన్ సౌత్-2 క్లస్టర్ హెడ్ రామరాజు, సజ్జలదిన్నె గ్రామ నాయకులు కేశవరెడ్డి, సుబ్బయ్య, హరినాథ్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, ఆర్‌అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు.

పప్పుశెనగ పంటలో విస్తరిస్తున్న ఎండు, వేరుకుళ్ళు తెగుళ్లు..!

-ఎండు తెగుళుతో పంట పసుపు రంగులో మారి వాడిపోతున్న వైనం -వేరుకుళ్ళు తెగుళుతో మొక్క వేర్లు నల్లగా మారి కుళ్లిపోతున్న దైన్యం -మరో నెలలో కోతలు జరుగనుండగా దిగుబడిపై పడనున్న తీవ్ర ప్రభావం

ఉరవకొండ, డిసెంబరు 25 ప్రభాతవార్త

ఎండు, వేరుకుళ్ళు తెగుళ్లు పప్పుశెనగ రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్‌లోని వజ్రకరూరు మండలంలో ఈ తెగుళ్లు వేగంగా విస్తరిస్తుండగా మిగిలిన మండలాల్లో అక్కడక్కడా కొన్ని గ్రామాల్లో కనిపిస్తోంది. ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఎకరానికి 20వేల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టి పంటను సాగు చేశామని ఇప్పుడు ఈ తెగుళ్ల కారణంగా దిగుబడి తగ్గి పెట్టుబడి కూడా నష్టపోయే పరిస్థితులు నెలకొంటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి

ఎండు తెగులు సోకిన పప్పుశెనగ పంట

మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు

వెళితే... రబీ పంట కాలంలో వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్‌లో పప్పుశెనగ పంట సాధారణ సాగు విస్తీర్ణం 25,328 హెక్టార్లు కాగా 15,280 హెక్టార్లలో సాగైంది. ఉరవకొండ మండలంలో 5,832 హెక్టార్లు, విడపనకల్లు మండలంలో 4,311 హెక్టార్లు, వజ్రకరూరు మండలంలో 5,090 హెక్టార్లలో, గుంతకల్లు మండలంలో 46.4 హెక్టార్లలో పంట సాగైంది. ప్రస్తుతం పంట పరిస్థితి ఆశాజకంగా ఉండి ఎకరాకు 8 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని రైతులు సంతోష పడుతున్న క్రమంలో ఎండు తెగులు, వేరుకుళ్ళు తెగులు వేగంగా విస్తరిస్తుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. తెగులు కారణంగా పంట దిగుబడి గణనీయంగా తగ్గి 2 నుంచి 3 క్వింటాళ్లకు మిగతా 3 లో...

అప్పిరెడ్డి హరినాథరెడ్డికి ఆటా లిటరరీ ఎక్సెలెన్స్ అవార్డు

అనంతపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

సాహితీ సాంస్కృతిక రంగాలలో గత రెండు దశాబ్దాలుగా డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి చేస్తున్న విశేష కృషిని గుర్తించి అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) వారు ఆటా ఎక్సెలెన్స్ అవార్డును ప్రకటించారు. హైదరాబాదులో డిసెంబరు 12 నుండి 27 వరకు జరుగుతున్న ఆటా వేడుకలు సందర్భంగా 27వ తేది సాయంత్రం రవీంద్ర భారతిలో జరగనున్న ముగింపు ఉత్సవసభలో అవార్డును హరినాథరెడ్డి అందుకోనున్నారు. డా అప్పిరెడ్డి హరినాథరెడ్డి రాయలసీమ ప్రాంతంలో వెలుగులోకి రాని అనేక సాహితీ సాంస్కృతిక అంశాలను, పత్రికలను వెలుగులోకి తెచ్చారు. సాధన పత్రికపై వీరు వెలువరించిన పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కారం కూడా 2014లో అందుకొన్నారు. సాహిత్య పరిశోధనతో పాటు నిరంతరం రాయల సామాజిక సమకాలిన విషయాలపై వందలాది వ్యాసాలు రాసారు. కేవలం సాహిత్య పరిశోధనలకే పరిమితం కాకుండా వేమన అధ్యయన అభివృద్ధి కేంద్రం, రాయలసీమ సాంస్కృతిక వేదిక, వేమన ఫౌండేషన్ తదితర సంస్థలు స్థాపించి విస్తృతంగా సాహితీ కార్యక్రమాలు, రాయలసీమ సాంస్కృతికోద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత దశాబ్దాకాలంగా రాయలసీమ మహాకవిసమ్మేళనాలు, సీమ సాహితీ పోటీలు, తెలుగు భాషా సాహిత్య కార్యక్రమాలు, ఉపన్యాసాలు, సదస్సులు, ప్రదర్శనలు నిర్వహిస్తూ కొత్తతరం సాహిత్యరంగంలోకి రావడానికి కృషి చేసారు. వేమన భావాజాలం విద్యార్థులలోకి తీసుకెళ్ళడానికి ప్రతి ఏడాది వంద విద్యాసంస్థలలో పద్యపోటీలు నిర్వహిస్తున్నారు. ఆటా ఆహ్వానంపై చికాగో, నాటా ఆహ్వానంపై డల్లాస్ వెళ్లి సాహితీ సభలలో పాల్గొన్నారు. అక్కడ అనేక సంస్థల నుండి ఇదివరకే పుర స్కారాలు కూడా అందుకున్నారు.

అప్పిరెడ్డి హరి నాథరెడ్డి

02ATP27_02ATP27.qxd 25-12-2025 PM 10:22 Page 1

ప్రత్యేక పుష్పాలంకరణలో దర్శనమిచ్చిన శ్రీనాగసుబ్రమణ్యస్వామి

చిలమత్తూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త

పుట్టలోకి పాలు పోసి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

చిలమత్తూరు మండల కేంద్రానికి సమీపాన గల చేనేపల్లిలో షష్టి సందర్భంగా గురువారం శ్రీనాగసుబ్రమణ్యస్వామి ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఏడాదికి వచ్చే షష్ఠి పండుగ చేనేపల్లి గ్రామవాసులు భక్తి శ్రద్ధలతో స్వామి వారిని కొలుస్తూ ప్రత్యక్షంగా సర్పము బయటికి వచ్చి ఆశీర్వచనాలతో ప్రసిద్ధి చెందిన చేనేపల్లిలో కొలువైన స్వామి వారిని దర్శించుకునేందుకు మునుపటి లాగానే గ్రామానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుండే దర్శనం కోసం బారులు తీరిన భక్తులు పుట్టలో పాలుపోసి తమ మొక్కులను తీర్చుకున్నారు. పూజ కార్యక్రమాలకు హాజరైన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. చిలమాత్తూరు పోలీసులు భద్రత చర్యలను చేపట్టారు. స్వామి వారిని ఎమ్మెల్యే వ్యక్తిగత ప్రభుత్వ కార్యదర్శి వీరయ్య, నియోజకవర్గం రాజకీయ సమన్వయకర్త శ్రీనివాసరావు, స్టేట్ ఎస్సీ కార్పరేషన్ డైరెక్టర్ గంగాధర్, బాలాజీ, లక్ష్మినారాయణ, నాగరాజు, నందీశ్, గౌరీశంకర్ దర్శించుకున్నారు.

నూతనంగా ఎంపికైన టిడిపి పార్లమెంట్ కార్యదర్శికి ఘనసత్కారం

ఆనంద్‌కుమార్, ఈడిగ జయప్పలను సత్కరిస్తున్న దృశ్యం

లేపాక్షి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షికి చెందిన మాజీ ఎంపిపి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద్‌కుమార్‌ను ఇటీవల టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శిగా అధిష్టానం ఎంపిక చేసింది. అదేవిధంగా రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్‌గా ఎంపికైన ఈడిగ జయప్పను టూరిజం శాఖ డైరెక్టర్‌గా ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో గురువారం టిడిపి నాయకులు వీరిని ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీలో సాధారణ కార్యకర్త నుండి పార్లమెంట్ స్థాయికి ఎదిగిన ఆనంద్‌కుమార్ రాజకీయ చరిత్రను పలువురు కొనియాడారు. అదేవిధంగా రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ స్థాయికి ఎదిగిన జయప్ప మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. అనంతరం వారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిష్ మంజు, గోవిందు, షేక్షావలి, డైరీ శ్రీరామప్ప, అంగడి అంజి, రామాంజి, హోటల్ బసవ, నాగరాజు, భావన, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు ఎస్ఐగా భాధ్యతలు చేపట్టిన సుమన్..

భాధ్యతలు చేపట్టిన యస్ఐ సుమన్

శెట్టూరు: డిసెంబర్25ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉన్న స్థానిక పోలీస్ స్టేషన్ కు నూతనంగా యస్ఐ సుమన్ గురువారం భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు నా దృష్టికి వస్తే ఎ్నతటి వారినైనా ఉపేక్షించేది లేదని,మట్కా, గుట్కా, పేకాట,దొంగతనా లు, అక్రమ మద్యం ,కిడ్నాప్ లు,లాంటికార్య కలాపాలకు దూరంగా ఉండాలని అందరి తోనూ కలసి మెలసి జీవించి స్నేహాభావంతో ఉండేలా మండల ప్రజలకుఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని యస్ఐ సుమన్ తెలిపారు.

డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి నరేష్‌లను సన్మానించిన నిమ్మల శ్రీధర్ టీం

గోరంట్ల, డిసెంబర్ 25 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ కమిటీలో గోరంట్ల మండలానికి చెందిన పులేరు మాజీ సర్పంచు జీనం నరేష్, కమ్మవారిపల్లి మాజీ సర్పంచు సుధాకర్‌రెడ్డిలకు మంత్రి సవితమ్మ సహకారంతో జిల్లా కమిటీలో ప్రముఖ పదవులు జిల్లా ఉపాధ్యక్షులు మరియు జిల్లా కార్యదర్శి పదవులు దక్కడంతో వారిని అభినందిస్తూ మండల టిడిపి సీనియర్ నాయకులు శ్రీధర్ బృందం స్థానిక పార్టీ కార్యాలయంలో శాలువాలలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిమ్మల శ్రీధర్‌తో పాటు పార్టీ నాయకులు కురుబ మహేంద్ర, సుభహాన్, మామిడికాయల హరి, తదితరుల ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, ఉత్తమరెడ్డి, నాగేనాయక్, నిడిమామిడిప్ప, దేవాంగం శ్రీనివాసులు, రవీంద్రనాయక్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడు, కార్యదర్శిలను సన్మానిస్తున్న నిమ్మల శ్రీధర్

వాజ్‌పేయి ఆశయాలను కొనసాగించాలి

గుంతకల్లు, డిసెంబర్ 25 ప్రభాతవార్త

భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి ఆశయాలను కొనసాగించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్ అన్నారు. వాజ్‌పేయి శతజయంతి వేడుకల సందర్భంగా వడ్డే రమేష్ ఆధ్వర్యంలో స్థానిక అనురాగ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నేటి రాజకీయ నాయకులకు వాజ్‌పేయి ఆదర్శప్రాయుడన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అంతకుముందు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటరామయ్య, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, నాయకులు రామకృష్ణారెడ్డి, శివశంకర్, సతీష్‌చౌదరి, లావణ్య, సరిత, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

వైన్ షాపులో చోరీ

చీప్ లిక్కర్ ఎత్తుకెళ్లిన దొంగ

హిందూపురం డిసెంబర్ 25 ప్రభాతవార్త

రాళ్లు పెట్టి దుప్పటి కప్పిన దృశ్యం

పట్టణంలోని పెనుగొండ మెయిన్ రోడ్డు పక్కన ఉన్న సూర్య వైన్స్ లో గురువారం తెల్లవారుజామున చోరీ జరిగింది. సీసీ కెమెరాలో రికార్డు అయిన విధంగా తెల్లవారుజామున ఒంటి గంట 40 నిమిషాలకు దొంగ తన మొహం కనబడకుండా ఉండేలా టవల్ కప్పుకొని వైన్ షాపు షట్టర్ ను రాడ్లతో పెకలించాడు. తదుపరి షాపు క్యాష్ కౌంటర్ లో ఉన్న 40 వేల రూపాయల నగదు తోపాటు రెండు కేసుల చీప్ లిక్కర్ రూ. 14,000 విలువైన మద్యం చోరీ చేశాడు. షాపులో ఖరీదైన మద్యం బాటిల్లో ఉన్నప్పటికీ దొంగ తనకు ఫేవరెట్ చీప్ లిక్కర్ బ్రాండ్లని మాత్రం ఎత్తుకెళ్లడం విశేషం. లక్షలాది రూపాయల స్టాక్ ఉన్నప్పటికీ వాటి జోలికి వెళ్లలేదు. దొంగతనం చేసే సమయంలో ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు షట్టర్ ముందు రాళ్లు పెట్టి దానికి దుప్పటి కప్పి మనిషి కాపలాగా పడుకున్నట్టుగా చిత్రీకరించాడు. ఉదయం షాపు తెరవడానికి నిర్వాహకులు వెళ్లగా దొంగతనం విషయం బయటకు వచ్చింది. షాపు యజమాని ప్రశాంత్ గౌడ్ ఎక్సైజ్, సివిల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సిఐ రాజగోపాల్ నాయుడు తెలిపారు.

వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు

పూజలో మున్సిపల్ చైర్మన్ రమేష్

హిందూపురం టౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త

సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న స్వామి వారి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు చేసి తదుపరి కవచధారణ ప్రత్యేక పుష్పాలతో అలంకరణ చేశారు. తదుపరి రథోత్సవం నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్ దంపతులతో పాటు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు జే పి కే రాము, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా పట్టణ శివారు ప్రాంతంలోని సూగూరు ఏటిగడ్డ ప్రాంతంలో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర, ఈశ్వర ఆలయాల్లో కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు చేశారు.

రథోత్సవం దృశ్యం

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ సందర్భంగా చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంతోపాటు రూరల్ మండలం పరిధిలోని పాలవాయి గ్రామంలో గోనభావి జాన్ పాల్ ఆధ్వర్యంలో షాలేము క్రిష్టియన్ బ్రదరన్ అసెంబ్లీ మినిస్ట్రీ ద్వారా గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో చర్చిలలో యేసుక్రీస్తు ను పూజించారు ఈ సందర్భంగా జాన్ పాల్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ త్యాగాలకు ప్రత్యేకగా ఉంటుందన్నారు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలకు చీరలు పురుషులు కు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో షాలేము క్రిష్టియన్ బ్రదరన్ అసెంబ్లీ మినిస్ట్రీ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కనేకల్‌లో వైభవంగా హిందూ సమ్మేళనం

కనేకల్లు డిసెంబర్ 25 ప్రభాతవార్త

హిందూ సమ్మేలానికి హాజరైన ప్రజానీకం

హిందూ సమాజ ఐక్యతకు పిలుపునిచ్చిన కళ్యాణ స్వామీజీ కనేకల్ పట్టణంలో హిందూ సమాజ ఐక్యతను చాటిచెప్పేలా హిందూ సమ్మేళ న సమితి ఆధ్వ ర్యంలో గురువా రం హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా సాగింది. ఈ హిందూ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా కళ్యాణ స్వామీజీ వారు హాజరై ప్రత్యేక ప్రసంగం చేశారు. కార్యక్రమానికి లక్ష్మణ్ జీ అధ్యక్షత వహించగా, అయోధ్య రామిరెడ్డి వేదికను అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సమ్మేళన సభను ఉద్దేశించి కళ్యాణ స్వామీజీ వారు మాట్లాడుతూ, ప్రస్తుత భారతదేశ పరిస్థితుల్లో హిందూ సమాజం కులాల వారీగా విడిపోకుండా ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతగానో ఉందని పేర్కొన్నారు. కులాన్ని ఇంటిగడపవరకే పరిమితంచేసి, సమాజంలో మనమంతా హిందువులమే అన్నభావనతో జీవించాలని ఆయన పిలుపు నిచ్చారు. "మనమంతా హిందువులం – మనమంతా బంధువులం" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. ఐకమత్యంతో ముందుకు సాగితేనే హిందూ సమాజానికి బలమూ, గౌరవమూ పెరుగుతాయని ఆయన తన సందేశంలో తెలిపారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళన సమితి నాయకులు మాట్లాడుతూ, కనేకల్ మండల పరిధిలోని హిందూ బంధువులు సకుటుంబ సపరివారంగా ఇలాంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని హిందూ సమాజ ఐక్యతను మరింత బలోపేతం చేయాలని కోరారు. ఇలాంటి సమావేశాలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయోధ్య రామిరెడ్డి, వేలూరు మరియప్ప, హనుమాపురం జయరాం చౌదరి, మాల్యం శరభన్నగూడ, కనేకల్ ముత్తుస్వామి తదితర ప్రముఖులు పాల్గొని తమ సందేశాలతో సభను ఉద్దేశించారు. అలాగే హిందూ సమ్మేళన సమితి సభ్యులు, స్థానిక హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నేరాలపైన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి డీఎస్పీ

గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న డి.ఎస్.పి హేమంత్ కుమార్

బత్తలపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలపైన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నేరాలకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్త పడాలని ధర్మవరం డీఎస్పీ హేమంత్కుమార్ సూచించారు. గురువారం రాత్రి మండలంలోని ఈదుల ముష్టూరు గ్రామంలో పర్యటించి, ప్రజలకు అవగాహన కోసం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రత, మాదక ద్రవ్యాలు వలన కలిగే దుష్ప్రభావాలు, సైబర్ సేఫ్టీ, రోడ్డు సేఫ్టీ, శక్తి యాప్, డిజిటల్ మోసాలు, మహిళలు, బాలికలపై జరిగే నేరాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, బాల్య వివాహాలు, ఫోక్సో కేసులు, గుడ్ టచ్‌బ్యాడ్ టచ్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు. ఈవ్ టీజింగ్లపై ప్రజలకు వివరించారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని, ఎలాంటి ఫ్యాక్షన్ గొడవలకు వెళ్లకూడదని. తమ పిల్లలను బాగా చదివించుకోవాలని సూచించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా మీ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100, 112కు సమాచారం అందించాలని వివరించారు. సమాజంలో ప్రస్తుతం ఆన్లైన్ మోసాలు అధికమయ్యాయని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ లు. ఖాతాల వివరాలు అడిగితే చెప్పకూడదన్నారు. చదువుకోవాల్సిన వయస్సులో విద్యార్థులు చెడువ్యసనాలకు బానిసలు కాకూడదన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనించాలని సూచించారు. ఈవ్ టీజింగ్ను పాల్పడితే చర్యలు తప్పదన్నారు. ద్విచక్రవాహహనాలు నడిపేవారు లైసెన్స్ కలిగి ఉండే హెల్మెట్ కచ్చితంగా ధరించాలన్నారు. ప్రజా భద్రతే పోలీసుల భాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో దర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుత్తిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

క్రైస్తవులు ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

గుత్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాం తాల్లో గురువారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చి, హోరేబ్ చర్చి, రోమన్ క్యాథలిక్ చర్చి, తదితర చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. లోకాన్ని సన్మార్గంలో నడిపించేందుకు యేసు క్రీస్తు అవతరించాడని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. ఏసుప్రభువు చెప్పిన ప్రేమ దయ శాంతి ప్రతి ఒక్కరూ పాటించాలని పేర్కొన్నారు. లచానుపల్లి రోడ్డులో ఉన్న స్వస్థతశాలలో పాస్టర్ అద్భుతకుమార్ భక్తులకు తన సందేశం ఇచ్చారు. వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, తదితరులు ప్రార్థనలలో పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ అప్రమత్తతతో తప్పిన ప్రమాదం

బ్రహ్మసముద్రం డిసెంబర్ 25 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం రాయలప్పదొడ్డి సబ్‌స్టేషన్‌లో సోమవారం ఉదయం షిఫ్ట్ ఆపరేటర్ అప్రమత్తత వల్ల ఓ ప్రాణాంతక ప్రమాదం తప్పింది. రాయలప్పదొడ్డి గ్రామానికి చెందిన త్రివేణి మానసిక స్థితి సరిగా లేక, సబ్‌స్టేషన్ యార్డులోకి ప్రవేశించి కరెంటు ముట్టుకుని ఆత్మహత్య చేసుకుంటానని ప్రయత్నించింది. ఈ ఘటనను గమనించిన సబ్‌స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ రంజిత్ వెంటనే స్పందించి, ఆమెను యార్డులోకి ప్రవేశించకుండా అడ్డుకుని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. రాయలప్పదొడ్డి గ్రామానికి చెందిన ప్రజల సహకారంతో ఆమెను అక్కడి నుంచి సురక్షితంగా పంపించడం జరిగింది. సమయస్ఫూర్తితో, బాధ్యతాయుతంగా వ్యవహరించి ఒక అమూల్యమైన ప్రాణాన్ని కాపాడినందుకు షిఫ్ట్ ఆపరేటర్ రంజిత్‌ను విజిలెన్స్ ఏపీటీఎస్ సీఐ అభినందించి, రూ.516/ నగదు బహుమతిని అందజేశారు.

కొత్త పంచాయితీలుగా హనుమనపల్లి, దొక్కలపల్లి, దాసే గౌడనపల్లి

అగళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

అగళి మండలంలో ప్రస్తుతం 13 పంచాయితీలు ఉన్నాయి. అదనంగా కొత్తగా మూడు పంచాయితీలను ఏర్పాటు చేయనున్నట్లు ఎంపిడిఓ గంగాధర్ తెలిపారు. దానికి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు. కోడిపల్లి పంచాయితీని విభజించి కొత్తగా దాసే గౌడనపల్లి పంచాయితీనిన ఏర్పాటు చేయనున్నారు. ఈ కొత్త పంచాయితీ పరిధిలో దాసేగౌడనపల్లి, జంగమరపల్లి, పూలపల్లి గ్రామాలు ఉంటాయి. కోడిపల్లి పంచాయితీ పరిధిలో కోడిపల్లి, ముకడాంపల్లి, ముకడాంపల్లి గొల్లహట్టి గ్రామాలు ఉంటాయి. దొక్కలపల్లి పంచాయితీ కూడా కొత్తగా ఏర్పాటు కానున్నది. దొక్కలపల్లి నూతన పంచాయితీ పరిధిలో దొక్కలపల్లి, దొక్కలపల్లి వడ్రహట్టి, దొక్కలపల్లి గొల్లహట్టి, హనుమయ్యపాళ్యం గ్రామాలు ఉంటాయి. ఇనగలూరు పంచాయితీని విభజించి దొక్కపల్లి పంచాయితీని ఏర్పాటు చేయనున్నారు. అదే విధంగా రాగేలింగనపల్లి పంచాయితీని విభజించి కొత్తగా హనుమనపల్లి పంచాయితీని ఏర్పాటు చేయనున్నారు. హనుమనపల్లి పంచాయితీ పరిధిలో హనుమనపల్లి, నర్సేగౌడనపాళ్యం గ్రామాలు ఉంటాయి. ఆర్‌జిహల్లి పంచాయితీలో ఆర్‌జి హల్లి, బొమ్మాసనపల్లి గ్రామాలు ఉంటాయి. ఇనగలూరు పంచాయితీలో ఐ తొనసనపల్లి, ఇనగలూరు గ్రామాలు ఉంటాయి. కోడిపల్లి పంచాయితీలో కోడిపల్లి, ముకడాంపల్లి, ముకడాంపల్లి గొల్లహట్టి ఉంటాయి. కొత్తగా దాసేగౌడనపల్లి పంచాయితీలో దాసేగౌడనపల్లి, పూలపల్లి, జంగమరపల్లి గ్రామాలను కలిపి కొత్త పంచాయితీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

హిందూపురం టౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త

ఉపన్యాసం ఇస్తున్న పాస్టర్ జేమ్స్

హిందూపురం పట్టణ వ్యాప్తంగా గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని దశరథరామయ్య కాలనీలోని మహిమ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ జేమ్స్ ఆధ్వర్యంలో మొదట ప్రార్థనలు నిర్వహించి భక్తుల మధ్య కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ జేమ్స్ మాట్లాడుతూ ప్రేమ, శాంతితో నిండిన క్రిస్మస్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా హిందూ సమ్మేళనం

బెలుగుప్ప, డిసెంబర్ 25 ప్రభాతవార్త

స్వాముల వారిని ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బెలుగుప్ప మండల కేంద్రంలో గురువారం అత్యంత వైభవంగా హిందూ సమ్మేళనం నక్కపల్లి, బెలుగుప్ప, ఆవులన్న, గుండ్లపల్లి తదితర గ్రామాలు ర్యాలీతో స్వాముల వారిని వాల్మీకి సర్కిల్ నుంచి శ్రీనివాస విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం ఆవరణం వరకు ర్యాలీ నిర్వహించారు. సభ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులుగా ఉత్సల నారాయణరెడ్డి అధ్యక్షులుగా ధనుంజయ్‌రెడ్డిని, ముఖ్య అతిథిగా శ్రీ గురువ దేవానంద స్వామి, అనంతపురం విభాగ ప్రచారిక్ శ్రీ లక్ష్మణులు జ్యోతిని వెలిగించి హిందూ సాంప్రదాయ, సాంస్కృతిక కార్యక్రమాలను శ్రీనివాస విద్యాకేతన్ పాఠశాల విద్యార్థులచే నిర్వహించారు. హిందూ సమ్మేళనం 1925వ సంవత్సరంలో ఏర్పాటు చేసి 100 సంవత్సరాల తర్వాత 2025వ సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర స్వయం సేవక్ సంఘం ఏర్పడినందుకు గాను ఒక హిందువు పండుగలా, జాతీయ స్థాయిలో హిందువులుగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అందులో భాగంగా హిందువులను సాంప్రదాయాలు పాటిస్తే స్వాతంత్ర్యం వచ్చే నాటికి హిందువులు 92 శాతం ఉండేవారు, ఇప్పుడు 74 శాతం ఉండటం వల్ల సంవత్సరానికి సంవత్సరానికి హిందువులు తగ్గుతున్నారని, అందుకోసం ప్రతి హిందువు ముగ్గురు సంతానాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. హిందువు అనేది పార్టీలకు అతీతంగా, భారతదేశాన్ని హిందూ దేశంగా ఒక తాటిపైకి రావాలని కోరారు. హిందువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన వారందరికీ అన్న ప్రసాదం అందించారు.

శ్రీ గురువు దేవానంద మాట్లాడుతున్న దృశ్యం

చిన్నముష్టూరు గ్రామంలో పోలీసుల కార్డన్ సెర్చ్

-అనుమానితుల గృహాలు తనిఖీ చేసిన ఎస్ఐ, సిబ్బంది

ఉరవకొండ, డిసెంబరు 25 ప్రభాతవార్త

చిన్నముష్టూరు గ్రామంలో తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ పి.జనార్దననాయుడు సిబ్బంది

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో గురువారం ఉరవకొండ పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ అదేశాల మేరకు అసాంఘిక శక్తుల ఆటకట్టించే క్రమంలో తెల్లవారుజామునే గ్రామానికి చేరుకున్న ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బందితో అనుమానితుల ఇళ్లలో తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించిన ఎస్ఐ పి.జనార్ధననాయుడు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా గొడవలకుదిగి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి శాంతి భద్రతలకు భంగం వాటిల్లేలా నడుచుకుంటే చట్టపరంగా శిక్షలు తప్పవన్నారు. పాత నేరస్తులు, రౌడీ షీటర్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరిగిందన్నారు. మట్కా, నాటుసారా, గుట్కా వంటి వాటి బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా సూచించారు.

అధికారులు నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమంటు ఆరోపిస్తున్న గ్రామస్తులు

వజ్రకరూరు డిసెంబర్ 25 ప్రభాతవార్త

మృతుడు వంశీ ప్రాణం తీసిన రహదారిపై మట్టి కుప్ప

రహదారిపై ఉన్నమట్టి కుప్ప యువకుడిని బలి కొన్న సంఘటన గురువారం మండలంలోని గడే హోతూరు గ్రామం వద్ద చోటుచేసుకుంది. గ్రామస్తులు మృతు నిబంధువులు తెలిపినవివరాల ప్రకారం మృతుడు బోయ వంశీ (24) గుంతకల్ పట్టణానికి వెళ్లి గొర్రెలకు మందులు తీసుకొని వస్తుండగా రాత్రి సమయంలో ఉరవకొండ గుంతకల్లు ప్రధాన రహదారిలో గడేహోతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు కొద్ది దూరంలో రహదారిపై గుంత వద్ద ఉన్న మట్టి కుప్పను ఢీ కొని మృతి చెందినట్లు తెలిపారు. రహదారిపై రంధ్రం ప్రమాదకరంగా మారినప్పటికీ, అధికారులు మరమ్మతులు చేపట్టకుండా రంధ్రం చుట్టూ నామమాత్రంగా మట్టికుప్పలువదిలివేతులు దులుపుకున్నారు. అవే మట్టి కుప్పలు గురువారం ఓ యువకుడిని బలి తీసుకున్నాయి. రెండు నెలల క్రితమే వార్తపత్రికలో ప్రమాదకరంగా రహదారిపై గుంత అనే శీర్షికన వార్తను ప్రచురించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఇదే రంధ్రం వద్ద సుమారు నెల క్రితం ఉరవకొండ నుంచి గుంతకల్లుకు విధులకు వెళుతున్న ఓ పోలీస్ కానిస్టేబుల్ బైక్ పై నుండి కింద పడి గాయాల పాలైన విషయం పాఠకులకు తెలిసిందే. వరుస ప్రమాదాలు జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు మాత్రం నిమ్మకు నీ రెత్తినట్టుగా వ్యవహరించడం విమర్శలకు దారితీస్తోంది. అధికారుల నిర్లక్ష్యం వల్లనే యువకుడు ప్రాణం కోల్పోయాడంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి రహదారిపై ఉన్న గుంతను వెంటనే పూడ్చివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

వినియోగదారుల సేవల్లో సురేష్ కుమార్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు

పుట్టపర్తి డిసెంబర్ 25, ప్రభాతవార్త

వినియోగదారుల సేవల్లో రాష్ట్రస్థాయి ఉత

ఘనంగా క్రైస్ట్ బిలివర్స్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు

అనంతపురం,
డిసెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

శాంతి సందేశాన్ని ఇస్తున్న రేవరెండ్ చల్లా కిషోర్‌చౌదరి

క్రిస్మస్ సందర్భంగా కళ్యాణ దుర్గం బైపాస్ రోడ్డులో ఉన్న క్రైస్ట్ బిలివర్స్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేవరెండ్ చల్లా కిషోర్ చౌదరి, రెవరెండ్ నతానియల్‌లు తన సందేశాన్ని ఇస్తూ.. శాంతి సమాధానాలకు కర్త క్రీస్తు జననం సర్వ లోక మానవాళి రక్షణ కొరకు యేసుక్రీస్తు ప్రభువు జన్మించాడని ప్రతి మనుష్యుని క్రీసులో సంపూర్ణునిగా చేసి ఆయన ఎడుట నిలువబెట్టవలేనని ప్రకటించు చున్నము అని సంఘునికి వాక్యోపదేశం చేసారు. ఈ కార్యక్ర మంలో సంఘ పెద్దలు సొలొమోను, జయపాల్, జాషువా, జయరాం, సుధీర్, పేతురు, జోయిల్, ఎలీషా, రమణయ్య, ఆశీర్వాదం, లాజర్, షారోన్, నేహమ్య, మార్క్ సిండియన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా కేఎం హర్షద్

అనంతపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కేఎం హర్షద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా కీర్తిశేషులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి కేఎం జకి ఉల్లా గారి తనయుడు కేఎం హర్షద్‌ను నియమించారు. ఈ సంద ర్భంగా ఆయనను మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మా ఆత్మీయ కుటుంబ సభ్యులు దివంగత కేఎం జకి ఉల్లా తనయుడు ఎన్నికవడం చాలా సంతోషంగా ఉందని, ఈ శుభ సందర్భ ంగా ఇవే మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా మన్నారు. భవిష్యత్తులో మరిం త ఉన్నత స్థాయిలో ఎదగాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆయన తెలియ జేశారు.

తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని గజమాలతో సత్కరించిన చిట్రెడ్డి సత్య నారాయణ రెడ్డి

రాప్తాడు,
డిసెంబర్ 25 ప్రభాతవార్త

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టి రాప్తాడు మండలం బొమ్మేపర్తి గ్రామానికి చెందిన చిట్రెడ్డి సత్య నారాయణ రెడ్డిని రాప్తాడు నియోజవర్గ ప్రచార విభాగం అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చాలు అందించగా ప్రకాష్‌రెడ్డి అతనికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిట్రెడ్డి సత్యనారాయణరెడ్డి శాలువా గజమాలతో ఘనంగా సత్కరించారు. తనవంతుగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఓవైపు కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ మరోవైపు పార్టీ అభివృద్ధికి పాటు పడాలని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సాకే వెంకటేష్, యూత్ కన్వీనర్ విశ్వనాథరెడ్డి, చింతకాయల జయన్న, పిట్టి రామాంజనేయులు, బొమ్మేతపర్తి నరసింహారెడ్డి, ఎర్రగుంట నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హిందూపూర్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బోయ సాకే వెంకటరాముడు

రాప్తాడు,
డిసెంబర్ 25 ప్రభాతవార్త

బోయ సాకే వెంకట రాముడు

హిందూపూర్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాప్తాడు మండలం బండమీదపల్లి గ్రామా నికి చెందిన బోయ సాకే వెంకట రాముడుని హిందూపూర్ పార్లమె ంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియ మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, ధర్మవ రం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ ఆశీస్సులతో ఈ పదవికి ప్రోత్స హిం చిన రాప్తాడు మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ధర్మవరపు మురళీకి ఆయ న కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి బాధ్యతను తన కు అప్పగించినందుకు పార్టీ ఆశయాలకు తగ్గట్టుగా క్రమశిక్షణతో నా బాధ్య తలను నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు.

అమరావతి వరద నివారణ ఒలక బోసి, ఎత్తుకోవడమే! - వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి రమణ

అనంతపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

అమరావతి వరద నివారణ ఒలక బోసి, ఎత్తుకోవడమే..అని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి రమణ పేర్కొన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. ఒకవైపు ప్రాజెక్టులు నిండక, హక్కుగా రావాల్సిన నీళ్లు రాక, రాయలసీమ గొంతు ఎండిపోతుంటే..! మరోవైపు రాజధాని అమరావతిని ముంపు బారి నుండి కాపాడడానికి వరద నీటిని మళ్లించడానికి రూ.443.76 కోట్ల రూపాయలు ఖర్చు చేయడమే బాబు విజన్‌గా ప్రవర్తిస్తున్నారన్నారు. కనీస పరిజ్ఞానం లేకుండా కాంట్రాక్టుల కక్కుర్తి కోసం, గతంలో రాజధానికి సేకరించిన 50వేల ఎకరాల భూమిని కాదని మరోసారి 44వేల ఎకరాలు సేకరిస్తూ, వరదలను బూచిగా చూపించి, రాజధాని నిర్మాణం చేపట్టి, అక్కడి రైతులకు న్యాయం చేయకుండ కాలయాపన చేస్తూ, వేల కోట్ల రూపాయలు అప్పులు తెస్తూ, ఎటువంటి ప్రణాళికలు లేకుండా, ఇలా రిజర్వాయర్‌లు, ఎత్తిపోతల పథకాల పేరుతో ప్రజాధనాన్ని, నీటి పాలు చేస్తున్నారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో గురువా రం మాజీ నియోజకవర్గ కన్వీనర్ చవ్వా రంగనాథ్‌రెడ్డి ఆధ్వర్య ంలో భారత మాజీ ప్రధాన మంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక కార్పోరేషన్ డైరెక్టర్ వై.రామాంజనేయులు, బిజెపి పట్టణ అధ్యక్షులు చెన్నా రంగనాయకులు, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సింగిరి లక్ష్మినారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు అమరవాణి, వీరభద్ర, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు అట్లా రాజశేఖర్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు జూటూరు ఓబిరెడ్డి, ఎం.వి. సుబ్బయ్య, ఉపాధ్యక్షులు హెచ్.ఆర్. ఆనంద్‌రెడ్డి, డి.వంశి, ఖాజా భాను, డాక్టర్ నాగేశ్వరావు, కార్యదర్శి ఈ.ఈశ్వర్‌నారాయణ, ట్రెజరర్ ఎల్.ఈశ్వర్‌రాజు, ఎం.నందగోపాల్, ఎస్‌సి మోర్చా అధ్యక్షుడు జి.రంగా, ఎస్‌టి మోర్చా అధ్యక్షుడు ఎస్.సురేష్‌కుమార్, యువ మోర్చా అధ్యక్షుడు ఎం.మధు, రూరల్ మైనార్టీ అధ్యక్షుడు జమాల్‌వలి, బిజెపి సీనియర్ నాయకులు భోగతి భీమలింగేశ్వర్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకురాలు బేతంపూడి విజయలక్ష్మి, బిజెపి నాయకులు కేశవరెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకే వన్నెతెచ్చిన అటల్ బిహారీ వాజపేయి పాలన

- రాష్ట్రపతి స్వయంగా ఇంటికెళ్ళి వాజపేయికి భారతరత్నను అందించటం గర్వకారణం - బిజేపి ప్రధాన కార్యదర్శి కుమారస్వామి - ఘనంగా మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి జయంత్సోవ వేడుకలు

పామిడి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

బిజేపి వ్యవస్థాపక అధ్యక్షులుగా పార్టీని దేశవ్యాప్తింగా విస్తరింపజేసిన అటల్ బిహారీ వాజపేయి భారత ప్రధానమంత్రిగా అందించిన సుపరిపాలన రాజకీయాలకే వన్నెతెచ్చిందని ఆపార్టీ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి పేర్కొన్నారు. పట్టణంలోని బిజేపి నాయకులు మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి జయంత్సోవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ రాజకీయాల్లో అపార అనుభవాన్ని ఘడించిన అటల్ బిహారీ వాజపేయి మంచి పరిపాలనాధ్యక్షుడిగా ఖ్యాతిని పొందిన మహానుభావుడని కొనియాడారు. భారత సాంస్కృతిక, తాత్విక సాంప్రదాయాల నుండి తీసుకోబడిన ఇతివృత్తాలతో రాజకీయ వ్యవహారిక సత్తా వాదాన్ని మిలితం చేయటంలో ఆయన ప్రసంగాలు, కవిత్వం ప్రసిద్ధి చెందాయన్నారు. సాంస్కృతిక గుర్తింపును ప్రజాస్వామ్య బహువచనంతో సమన్వయం చేయటానికి ప్రయత్నించిన హిందూ జాతీయవాద ప్రవహానికి ప్రాతినిద్యం వహించటం జరిగిందన్నారు. అటల్ బిహారీ వాజపేయి దేశానికి అందించిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 2015లో అత్యున్నత భారతరత్న పురస్కారానికి ప్రకటించగా అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ స్వయంగా ఆయన ఇంటికెళ్ళి అందజే యటం గర్వించదగ్గ విషయం అన్నారు. రాజకీయ కోవిదుడు బహుప్రజ్ఞాశాలి అటల్ బిహారీ వాజపేయి బౌతికంగా దూరం అయిన ప్పటికీ మనందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహో న్నతుడని తెలియజేశారు. అనంతరం అటల్ బిహారీ వాజ పేయి జయం తోత్సవ కేక్‌ను కట్ చేసిన బిజేపి నాయకులు పలువురి పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మనోజ్‌కుమార్, ఉపాధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున ఆచారి తదితరులు పాల్గొన్నారు.

వాజపేయి చిత్రపటానికి పూల మాలలతో నివాళులు అర్పిస్తున్న దృశ్యం

25 ఏళ్ల అపూర్వ కలయిక క్రిసెంట్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అనంతపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

క్రిసెంట్ స్కూల్లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రీసెంట్ స్కూల్ నిర్వాహకులను సన్మానిస్తున్న దృశ్యం

25 ఏళ్ల తరువాత పాఠశాల విద్యార్థులు మళ్లీ కలుసుకున్నారు. తాము చదివిన పాఠశాలలో కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలు నెమరు చేసుకున్నారు. అప్పట్లో అయ్యవాళ్ళ చదువులు గురించి, క్రమశిక్షణ గురించి, తోటి స్నేహితులు ఆటలు, పాటలు చదువులు గురించి ఒకరు నగరు ఆనందంతో చర్చించుకుని ఆప్యాయంగా గడిపారు. అది ఎక్కడో కాదు అనంతపురం నగరంలోని క్రిసెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో గురువారం జరిగింది. పూర్వ విద్యార్థుల సమ్మేళనం వివరాలు ఇలా ఉన్నాయి.క్రిసెంట్ విద్యా సంస్థల చైర్మన్ షఫిఉల్లా, వైస్ చైర్మన్ షమీం సఫీ ఉల్లా, కరెస్పా ండెంట్ కె.ఎం షకీల్‌షఫీ, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బందితో కలిసి ఈ వేడుకలను నిర్వహించుకున్నారు. అనంతపురం పట్టణంలోని, క్రిసెంట్ పాఠశాల విద్యార్థుల ఆత్మీయ కలయిక నిర్వహించారు. 1990-2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన వారంతా దాదాపు 75 మంది కలిసి ఈరోజు మరలా ఇదే పాఠశాలలో కలుసుకుని జ్ఞాపకాలను నెమరు వేసు కున్నారు.

25 సంవత్సరాల గుర్తు ఉన్న తెలుపు సహచర విద్యార్థుల్లో ఒక ట్రస్టీగా ఏర్పడి తమలో ఎవరికి ఏ ఆపద వచ్చినా సకాలంలో స్పందించి ఒకరికి ఒకరు తోడుగా ఉండే విధంగా ఒక నిబంధన చేసుకు న్నారు. గతంలో స్కూల్ రోజుల్లో గడిపిన తీపి జ్ఞాపకాలు మరుపురాని వన్నారు. అందరు ఒకేచోట కలిసి కూర్చుని ఎంతో ఆనందంగా భోజనాలు చేసి ఆప్యాయంగా పలకరించుకున్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నమనీ తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు, విద్యార్థులు శాలువాలుతో సన్మానించారు. ప్రతి ఏడాది ఇలానే కలుసుకునేల మంచి ప్రణా ళిక చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువులను, రీసెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్మన్, కరస్పాండెంట్, తదితరులను ఘనంగా సన్మానించారు.

కే.యం.షకిల్ షఫీ చేతుల మీదుగా గరీబ్‌కా దర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లిం పేద ఆడబిడ్డ పెళ్లిళ్లకు సరుకులు అందజేత

అనంతపురం, డిసెంబర్ 25 ప్రభాత వార్త బ్యూరో

నగరంలోని ఆజాద్ నగర్‌లో గురువారం గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాలుగు పేద ముస్లిం ఆడబిడ్డ పెళ్లిళ్లకు అవసరమయ్యే రూ.30 వేల రూపాయల సరుకులను అందజేశారు. ముఖ్య అతిథులుగా అల్ హజ్ కె.యం.షకిల్ షఫీ, తనయుడు కే.ఎం.జునైద్ హాజరై మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా ఈ ట్రస్ట్ పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, పేద ముస్లిం పెళ్లిలకు ట్రస్టు ద్వారా ఈ సేవా కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా ఈ నాలుగు పెళ్లిళ్లకు ఇచ్చిన దాతలకు కృతజ్ఞతలు ఆ అల్లా ఆశీస్సులు ఉండాలని తెలియజేశారు. అలాగే కుల మతాలకతీతంగా అంత్యక్రియలను వారి వారి సాంప్రదాయల ప్రకారం నిర్వహించడం, వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందజేయడం, ఇలా ఎన్నో సేవా కా ర్యక్రమాలు నిస్వార్థంగా ట్రస్ట్ అధ్యక్షులు జిలాన్ భాష నిర్వ హిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలి యజేశారు. ఇలాగే ఇంకా ఎంతో మందికి సహాయ సహకా రాల అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగడి ఇషా క్, పాన్ మహబూబ్ బాషా, ఖిద్మత్ బ్రాంచ్ మేనేజర్ ప్రెసిడెంట్ హాజీపీరా, గవర్నమెంట్ ఖాజీ జాహిద్ హుస్సేన్, ఇనాయత్, కట్టుబడి బాబాజీ, షేక్ నూర్ బాబా, షాకీర్, నౌషాద్, షామీర్, సాదిక్, చికెన్ బాషా, సలీం, గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

పెళ్లికి కావాల్సిన సరుకులను అందజేస్తున్న దృశ్యం

మరణాన్ని సైతం జయించిన లోకరక్షకుడు యేసుక్రీస్తు

- క్రిస్మస్ వేడుకల్లో స్మిర్న ప్రార్థన మందిరం ఫాస్టర్ వందనంబాబు - యేసుక్రీస్తును స్తుతిస్తూ చర్చీల్లో ప్రార్థనలు

పామిడి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

పాపుల పరిరక్షణ కోసం మరణాన్ని సైతం జయించి తిరిగి జన్మించిన లోకరక్షకుడు యేసుక్రీస్తు అని స్మిర్న ప్రార్థన మందిరం ఫాస్టర్ వందనంబాబు పేర్కొ న్నారు. యేసుక్రీస్తు పుట్టకను స్మరించుకుంటూ గురువారం క్రైస్తవులు క్రిస్మస్ పండుగలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ముసాయిమైన చర్చీల్లో వేకువజాము నుండే ప్రభువును కీర్తస్తూ భక్తిగీతాలను ఆలపిస్తూ ప్రార్థనలు చేశారు. క్రైస్తవులు అందరూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగను సంతోషంగా జరుపుకోవటంతో చర్చీలన్నీ కిటకిటలాడాయి. ఈమేరకు పట్టణంలోని స్మిర్న ప్రార్థన మందిరం నందు జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఫాస్టర్ వందనంబాబు మాట్లాడుతూ మానవాళి పాప పరిహారానికే యేసుక్రీస్తు లోకానికి వచ్చాడన్నారు. పాపులను రక్షించటానికి శిలువ వేయబడి మరణించిన మూడు రోజులకు తిరిగి లేచిన ఘనత యేసుక్రీస్తుదని ఆయనకు మరణం లేదని పరిశుద్ధాత్మ ద్వార లోకంలో మార్పును తీసుకురావటానికి బోధనలు చేశారని తెలిపారు. లోకాన్ని రక్షించానికి మరణాన్ని సైతం జయించి తిరిగి జన్మించిన యేసు క్రీస్తును మనందరం స్తుతిస్తూ ఆరాధిస్తూ ఆయన యందు విశ్వాసాన్ని ఉంచాలని హితబోధ చేశారు. అనంతరం క్రిస్మస్ విశిష్టతను వివరిస్తూ ఈశుభది నాన ప్రజలంతా సంతో షంగా గడపాలని ఆకాంక్షిస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు.

క్రిస్మస్ విశిష్టతను వివరిస్తున్న ఫాస్టర్ వందనంబాబు

శ్రీ.సరితా ప్రశాంత్ జయంతి వేడుకలు

భవిత స్కూల్ ఉపాధ్యాయులకు ఉత్తమ సేవా పత్రాలను అందించిన స్పేస్ కళాశాల యాజమాన్యం.

నల్లచెరువు డిసెంబర్ :25 ప్రభాతవార్త,

కదిరి స్పేస్ కళాశాల కరస్పాండెంట్ ప్రశాంత్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని పూల మాలవే నివాళులలు అర్పించారు అనంతరం నల్ల చెరువు ఉన్నత పాఠశాల భవిత స్కూలు ఉపాధ్యాయులు పిల్లలకు ప్రత్యేక బోధనలు చెప్పి ఉపా ధ్యాయుల సేవల గుర్తించి భవిత స్కూలు చదువుతున్న దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థుల కోసం టి ఎల్ ఎం అందించారు అదేవిధంగా భవిత సెంటర్లో పనిచేసే ప్రత్యేక ఉపాధ్యాయులు నరసింహుడు, వినయ్‌లను శాలువాతో సన్మానించారు. ప్రత్యేక ఉపాధ్యా యులు మాట్లాడుతూ భవిత సెంటర్లలో దివ్యాంగ విద్యార్థుల పట్ల , ప్రత్యేక ఉపాధ్యాయుల పట్ల శ్రమను గుర్తించి ఎంతో చొరవ చూపిస్తు న్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ స్పేస్ కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞ తలు తెలియజే స్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మరియు తాహిర్ సార్ మరియు ప్రత్యేక ఉపాధ్యాయులు మురళి, సౌజన్య, అన్వేష్, భారతి, శ్రీనివాసులు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా కిస్మస్ వేడుకలు

తనకల్లు, డిసెంబర్ 25 ప్రభాతవార్త

వేడుకల్లో పాల్గొన్న పాస్టర్ కళ్యాణ్, తదితరులు

తనకల్లు మండలం దేవళం తండాలో విశ్వవాణి చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ యేసు క్రీస్తు చూపిన మార్గంలో అందరూ నడిచి ఆయన ప్రేమను అందరికి చాటి చెప్పాలన్నారు. లోకాన్ని సన్మార్గంలో నడిపించేందుకు యేసు క్రీస్తు అవతరించారన్నారు. ఏసుప్రభువు చెప్పిన ప్రేమ దయ శాంతి ప్రతి ఒక్కరూ పాటించాలని పేర్కొన్నారు. ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించి ప్రతి ఒక్కరు మంచి ప్రవర్తన, నడవడికతో మెలగాలన్నారు. అనంతరం చర్చిలో ప్రార్థనలను నిర్వహించారు. హాజరైన వారికి పాస్టర్ సొంత ఖర్చుతో భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమ ంలో ఎట్టి కిష్టప్ప. ఎట్టి నారాయణస్వామి. గోపాల్‌నాయక్, తిప్పననాయక్, సరోజమ్మ, శాంతమ్మ, ఎట్టి నరసమ్మ. గంగాధర్, చర్చి స్థలం దాత అయిన నరసింహులు. రమణమ్మ, బాలు. రఘునాథ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను పర్యవేక్షించిన ఈఒ

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఈఒ, పోలీసులు

ఈ నెల 30వతేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తాడిపత్రి పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకట రమణస్వామి దేవస్థానంలో చేపట్టిన ఏర్పాట్లను గురు వారం ఆలయ ఈఒ రామాంజనేయులు పోలీసులతో కలిసి పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆలయంలో పల, వెలుపల ఏర్పాటు చేసిన క్యూలైన్లను వారు పరిశీలించారు. భక్తులకు ఎలా ంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వారు నిర్వాహకులకు తెలియచేశారు.

టిడిపి అధికార ప్రతినిధిగా శశాంక్ చౌదరి ఎంపిక

ఆత్మకూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త

శశాంక్ చౌదరి

హిందూపురం పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధిగా రెండ వమారు ఆత్మకూరు మండల పరిధిలోని పి.సిద్దరాంపురం గ్రామానికి చెందిన శశాంక్ చౌదరి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా పార్లమెంట్ అధికార ప్రతినిధిగా ఎన్నికైనా శశాంక్ చౌదరి మాట్లాడుతూ హింధూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధిగా రెండవ సారి అవకాశం కల్పిం చిన ముఖ్యమంత్రి నారా చ ంద్రబా బు నాయు డు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలిపారు.నా వంతుగా పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అహర్నిశల కృషిచేస్తానని పేర్కొన్నారు.

మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఆత్మకూరు,
డిసెంబర్ 25 ప్రభాతవార్త

మేరిమాత చర్చిలో కొవ్వొత్తులను వెలగిస్తున్న పిల్లలు

మండల వ్యాప్తంగా క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపు కున్నారు.క్రిస్ మస్ సందర్భంగా ప్రార్థన మంది రాలును సర్వాంగ సుందరంగా విద్యుద్దీపాలతో అలంకరించారు. పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్మాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి.ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురష్క రించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావర ణంతో కళకళలాడ ింది.బుధ వారం రాత్రి 9 గంటల నుంచి 12 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. పి.యాలేరు గ్రామంలో ఉన్న మేరిమాత చర్చ్‌లో క్రైస్తవ మత గురువు ఫాదర్ లోక రక్షకుడు ఏసుక్రీస్తు బోధనలును వివరించారు .ప్రేమ, త్యాగం, మానవత్వం వంటి విలువలు ఈ ప్రపంచానికి ఎంత అవసరమో ఆయన తన ఉప న్యాసంలో స్పష్టంగా చెప్పారు.గ్రామ సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి కుల,మతాలకు అతీతంగా అందురూ సంతోషాలతో ఉండాలని ఏసుక్రీస్తును కోరుకున్నట్లు తెలియజేశారు .సాయంత్రం గ్రామ ప్రజలు మేరిమాత చర్చ్‌లో కొవ్వొత్తులను వెలగించి తమ భక్తిని చాటారు.

రుద్రంపేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.

అనంతపురం రూరల్,
డిసెంబర్ 25 ప్రభాతవార్త :

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీటీసీ మహబూబ్ బీ తదితరులు.

అనంతపురం రూరల్ మండ లం రుద్రంపేట పంచాయతీ పరిధిలో మార్నింగ్ స్టార్ గాస్ప ల్ ప్రేయ ర్ ఫెలోషిప్ చర్చి లో గురువారం కిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వైఎస్ ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రా మిరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక రుద్రంపేట వైయ స్సా ర్సీపి ఎంపీ టీసీ మహబూబ్ బీ పాల్గొన్నారు. ఎంపీటీసీ మహబూబ్ చర్చిలో కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు పాస్టర్. కె.ఐజయ్య షారా, ఎంపీటీసీ ని సన్మానించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె శాంతి, సంతోషం, త్యాగం, ప్రేమ, కరుణకు తార్కాణంగా మనమంతా కులం, మతం, ప్రాంతం,అతీతంగా క్రిస్మస్ పర్వదినాన్నిజరుపుకుంటాము. క్రీస్తు జీవన గమనం, నేటికీ అందరికీ ఆచరణీయం. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంతటి సహనం, అవధుల్లేని త్యాగం, శాంతియుత జీవనం వంటివి మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలు. క్రీస్తు బోధనలు ఎప్పటికీ మనుషులందరినీ మంచి మార్గంలో నడిపిస్తాయి.క్రీస్తు సందేశాన్ని అర్థం చేసుకుని అంతా ఐకమత్యంతో మెలుగుతూ.. ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవరచు కోవాలి.లోక రక్షకుడు, సర్వోన్నతుడు, యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ రోజును సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో సంతోషంగా జరుపుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ వలి, నాగమణి , షేక్ బార్ ఆరిఫా, సిమ్మి, రెవరెండ్, విజయ్ కుమార్ కుర తాల, జాన్ మనోహర్, మద్దన్న, రవి, నరేందర్ వర్మ., సుమిత్ర పాల్, శి శిరోమణి, పాల్గొన్నారు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రసంగిస్తున్న పాస్టర్ జాషువా నాయక్

కోలాటాలతో చిన్నారుల నృత్యం

నల్లచెరువు డిసెంబర్: 25 ప్రభాత వార్త,

నల్లచెరువు మండలంలోని సి ఎస్ ఐ చర్చ్ జాషువా నాయక్

04ATP25_04ATP25.qxd 25-12-2025 PM 11:13 Page 1

నేటి నుంచి ఏఎస్ఏ ఉమెన్ కప్ టీ-20 టోర్నీ

ఆర్డిటి క్రీడా మైదానంలో యుఎస్ఎ అట్లాంట మహిళా జట్లు

అనంతపురం సిటీ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

ఆర్డిటి క్రీడా మైదానం వైదికగా శుక్రవారం నుంచి ఏఎస్ఎ ఉమెన్ కప్ ఇన్విటేషన్ క్రికెట్ టోర్నీ జరగనుంది. ఏడిసిఏ, ఏఎస్ఏ సంయుక్తంగా మహిళా క్రికెట్ టీ-20 మ్యాచ్‌లు నాలుగు రోజులపాటు జరగనున్నాయి. ఈ టోర్నీలో యుఎస్ఏ అట్లాంట జట్టు, బెంగుళూరు సుప్రసిద్ధి అకాడమి జట్టులతోపాటు విజయవాడ, కడప, ఒంగోళు, అనంతపురం జట్లు పాల్గొనున్నాయి. ఆర్డిటి గ్రౌండ్‌తోపాటు రాయలసీమ క్రికెట్ గ్రౌండ్‌లో టీ-20 రౌండ్ రాబిన్‌లీగ్ మ్యాచ్‌లలో ఆయా జట్లు పోటీ పడనున్నాయి. అట్లాంట టీంతో పాటు బెంగుళూరు జట్టు, ఇతర జట్లు గురువారం ఆర్డిటి క్రీడా మైదా నంలో ప్రాక్టీస్‌ను నిర్వహించాయి. ఈ నెల 30న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

విశ్వశాంతికి ప్రేమ, కరుణ, దయ, క్షమగుణం బోధించిన మహానీయుని ఆశయాలు అందరికీ మార్గదర్శకం కావాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని టవర్‌క్లాక్ సమీపంలోని సి అండ్ ఐజిఎం మిషన్ చర్చ్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఫాల్గొని కేక్ కట్ చేసినియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క ందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. ఏసు ప్రభు జీవిత చరిత్ర, ప్రబోధనలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుండటం సంతోషించ దగ్గ విషయమన్నారు. సర్వమతాలు అన్ని వర్గాలను ప్రభుత్వం సమదృష్టితో అందరి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. క్రిస్మస్ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలన్నారు. క్రిస్టియన్ల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ చర్చిల ఫాస్టర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సిఎస్ఐ, ఆర్‌సిఎం చర్చిల్లో గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెలే జె.సి అశ్మిత్‌రెడ్డి కట్ చేసి చిన్నారులకు తినిపించారు. అనంతరం ఆయన క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో బింగి ప్రభాకర్, బింగి యేసురత్నం, బింగి రాజశేఖర్, బింగి రాజా, రవిశేఖర్, బింగి నవీన్, బింగి ప్రవీణ్, బింగి అని ల్, ఆప్పేచర్ల ప్రసాద్, బందెల సత్య, అప్రచార్ల సుధాకర్, అశోక్, మేకప్ రాజేష్, కల్లూరు విజయ్, మెసా రాజ్, మేసా కిరణ్, అప్రచర్ల జానీ, ఈటె జాన్, అప్రాచర్ల బాబు, బందెల సంతోష్, సౌండ్ విజయ్, మిద్దె రాజేష్, బింగి ప్రశాంత్, బింగి అంకిత్, బింగి రంజిత్, అంగడి సూచి, సంబు రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన క్రైస్తవులు

పెద్దారెడ్డికి కేక్ తినిపిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు గురువారం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నివాసానికి వెళ్లి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాం క్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రేమ, శాంతి, సౌభ్రాత్రృత్వానికి ప్రతీక అయిన క్రిస్మస్ పండుగను అందరూ ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకోవాల ని, ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, ఆరోగ్యం, శుభఫలితాలు కలగాల ని ఆకాంక్షించారు. అనంతరం కేతిరెడ్డి పెద్దారెడ్డి క్రైస్తవ సోదరులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని మరింత బలపరు స్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కందిగోపుల మురళి, టైలర్స్ కాలనీ నరసింహారెడ్డి, హనుమంత్‌రెడ్డి, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పక్ష పోరాటమే పరమావధి

: సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో సీపీఐ నాయకుల ప్రతిన
: యాడికిలో ఘనంగా శతాబ్ది ఉత్సవాల నిర్వహణ

-ప్రసంగిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్

సీపీఐ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

యాడికి(తాడిపత్రి), డిసెంబరు25,ప్రభాతవార్తః

పార్టీ ఆవిర్భావం నుంచి వందేళ్లుగా ప్రజల పక్షాన నిలిచి పోరాడటమే సీపీఐ పరమావధిగా భావిస్తోందని, ప్రభుత్వాలు చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు అండగా నిలుస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్ తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా త్యాగాల విజయస్ఫూర్తి సభలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటోందని ఆయన అన్నారు. 1925లో ఆవిర్భవించిన సీపీఐ ఎన్నో త్యాగాలు, ఉద్యమాలు చేసి స్వాతంత్ర్యం కోసం కార్మిక, కర్షక వర్గాలను ఏకం చేసిందని ఆయన వివరించారు. ప్రజల పక్షాన నిలిచి ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పలు పోరాటాలకు రూపకల్పన చేసిన పార్టీగా ప్రజల్లో చక్కటి గుర్తింపును తెచ్చుకుందని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి చెప్పారు. మొదట మండల సీపీఐ సీనియర్ నాయకులు శ్రీరాములు చేతుల మీదుగా సీపీఐ పతాకాన్ని ఆవిష్కరింపజేశారు. పలువురు వక్తలు సీపీఐ పోషిస్తున్న సామాజిక పాత్రపై చక్కటి సందేశాలు అందించారు. అనంతరం సీపీఐ పార్టీ తరపున పోరాటాలు చేసి ప్రాణత్యాగం చేసిన సీపీఐ నాయకుల కుటుంబ సభ్యులను, సుదీర్ఘ కాలం పాటు సీపీఐ తరపున సేవలందిస్తున్న మైల సాంబశివుడు వంటి సభ్యులను ఘనంగా సత్కరించారు. మండలఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, నీలూరు లక్ష్మయ్య, సుబ్బయ్య, వెంకటరాముడు యాదవ్, రామదాసు, వేములపాడు, తూట్రాళ్ల పల్లి మాజీ సర్పంచులు వీకే ప్రదీప్‌రెడ్డి, శామ్‌సుందర్ నాయుడు, వెంగమ నాయుడు కుమారుడు అజయ్, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి, సామాజిక వేత్త అబ్దుల్ రజాక్, చేనేత కార్మిక నాయకుడు నారాయణస్వామి, సీపీఐ నాయకులు బషీర్, రాముడు, గరిడి శివన్న, బండారు రాఘవ, రసూల్, ఏఐఎస్ఎఫ్ కుళ్లాయిస్వామి, నరసింహ, రబ్బాని, సర్దార్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి మండలపూజ

ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

ప్రత్యేక అలంకరణలో శ్రీఅయ్యప్ప స్వామి



పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

భజన చేస్తున్న అయ్యప్ప భక్తులు

భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

మడకశిర డిసెంబర్ 25 ప్రభాతవార్త;

పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం మండలపూజా కార్యక్రమాలను ఆలయ కమిటీసభ్యులు మరియు మాలధరించిన అయ్యప్ప భక్తులు ఘనంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మండలపూజలో భాగంగా తెల్లవారుజామున ఉదయం 5 గంటల నుండి పుణ్యాహవాచనము, 6 గంటలకు గణపతిపూజ, 6-30 గంటలకు నాంది, నవగ్రహారాధన, కళశస్థాపన, శ్రీఆదిత్యాది నవగ్రహపురస్సర గణపతిహోమాదులు, శ్రీలక్ష్మీ హోమము, అవివాహిత శ్రీధర్మశాస్తా హోమము 7.30 గంటలకు మూల విరాట్ శ్రీఅయ్యప్ప స్వామికి నెయ్యాభిషేకము, 10 గంటలకు పూర్ణాహుతి, హారతి, కళశస్థాపన, 10.30 గంటలకు కన్నెస్వాములచే జ్యోతిపూజ, 11 గంటలకు గురుపూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 11-30 గంటలకు శ్రీఅయ్యప్ప సన్నిధానంలో పూజలకు అన్నదానంనకు ఇతర అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన దాత లకు సన్మాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు మాలధరించిన అయ్యప్పభక్తుల ఆధ్వర్యంలో భక్తి పాటలతో భజన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మధ్యాహ్నం 1గంటకు 18 మెట్ల పూజ మరియు మెట్లపై కర్పూర హారతి అనంతరం మహామంగళహారతి మండలపూజకు హాజరైన భక్తులకు తీర్థప్రసాద వినియోగము మరియు సర్వులకు అన్నసంతర్పణ కార్యక్రమంను నిర్వహించారు. సాయంత్రం పూలరథంపై శ్రీఅయ్యప్ప స్వామిని పట్టణ పురవీధుల గుండా మేళతాళాలతో మాలధరించిన అయ్యప్ప స్వాములు పేటైతుళ్ళీ నృత్యములచే అయ్యప్ప శరణుఘోషలు చేస్తూ, బాణసంచాలను పేల్చుతూ స్వామివారిని కనులపండుగగా అలంకరించి రథంపై ఊరేగి ంచారు. స్వామివారు అత్యద్భుతమైన రథంపై పురవీధులగుండా ఊరేగుతూ వస్తుంటే భక్తులు అడుగడుగునా కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడులను తీర్చుకొంటూ తమ భక్తిభావాన్ని చాటుకొన్నారు. ఊరేగింపు తరువాత రాత్రి పడిపూజ హరివరాసనంతో మండలపూజా కార్యక్రమాలను ముగించారు. ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడానికి తోడ్పాడు అందించినందుకు భక్తులందరికి ఆలయకమిటీ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

ఆలూరు సాంబశివారెడ్డిని కలిసిన రాష్ట్ర కార్యదర్శి గువ్వల శ్రీకాంత్ రెడ్డి

ఆలూరుసాంబశివారెడ్డికి పుష్పగుచ్చాలు అందజేస్తున్న రాష్ట్ర కార్యదర్శి గువ్వల శ్రీకాంత్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

శింగనమల, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన గువ్వల శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డిను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు సహకరించిన ఆలూరు సాంబ శివారెడ్డికి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేసి, రానున్న 2029 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిగా చేసుకునే దిశగా సమిష్టిగా పనిచేయాలని సూచించారు.

వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, జగనన్న పుట్టినరోజు సందర్భంగా ఐర్లాండ్, లండన్, కువైట్, ఖతార్, దుబాయ్ మొత్తం ఐదు దేశాల్లో నిర్వహి ంచిన వివిధ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసి భారత్‌కు తిరిగి వచ్చిన సందర్భంగా, వైఎస్సా ర్‌సీపీ నేతలు ఆయనను అభినందించారు. జగనన్న పుట్టినరోజు వేడుకలను ప్రపంచవ్యాప్తంగా విజయవంతంగా నిర్వ హించినందుకు ఆలూరు సాంబ శివారెడ్డికి నాయకులు శుభాకాం క్షలు తెలి పారు. పార్టీని మరింత బలోపేతం చేసి, జగనన్నను ముఖ్యమంత్రిగా చేసు కోవడమే లక్ష్యంగా పనిచేయాలని వైసీపీ నాయకులకు ఆలూరు సాంబశి వారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గువ్వల శ్రీకాంత్ రెడ్డి, బుక్కరా య సముద్రం మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు నాగలింగారెడ్డి, నియోజ కవర్గ వైసీపీ ఎగ్జిక్యూ టివ్ మెంబర్ పురుషో త్తమ్, వైసీపీ సీనియర్ నాయకుడు మల్లికార్జున, రెడ్డి కమ్యూనిటీ డెవల ప్‌మెంట్ సొసైటీ గౌరవాధ్యక్షుడు గట్టిరెడ్డి, బయపరెడ్డి, మండల మాజీ వ్యవసా య సలహా దారుడు పెద్ద కొండయ్య, చికెన్ నారా యణస్వామి, పప్పూరు పెద్దిరెడ్డి, రోటరీపురం నాగ, రేగడ కొత్తూరు ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, రోటరీపురం నాగరాజు, గంగరాజు, సునిల్, కొర్రపాడు మాజీ ఎంపీ టీసీ అక్కులప్ప, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి వాజ్‌పేయి

- బిజెపి సెల్స్ రాష్ట్ర కన్వీనర్ చిరంజీవిరెడ్డి

వాజ్‌పేయి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బిజెపి నేతలు

అనంతపురం సిటీ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి అటల్ బిహారీ వాజ్‌పేయి అని రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి కొనియాడారు. మాజీ ప్రధానమంత్రి భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతిని పురస్కరించుకుని నగరంలోని ఆయన విగ్రహానికి బిజెపి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి సెల్స్ రాష్ట్ర కన్వీనర్ చిరంజీవిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్‌గౌడ్, దేవిరెడ్డి లక్ష్మిదేవి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డిలు పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అతి చిన్న వయస్సులోనే పార్లమెంట్‌లో అడుగు పెట్టిన అటల్ బిహారీ వాజ్‌పేయి నాటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూకు అనేక సంస్కణలపై సలహాలను ఇచ్చి దేశ అభ్యున్నతికి పాటు పడ్డారన్నారు. అదే విధంగా కార్గిల్ యుద్ధంలో ఆర్మీకి తోడుగా నిలిచారని కొనియాడారు. రాజనీతిజ్ఞుడిగా అబ్దుల్ కలాంతో కలిసి అనుబాంబు పరీక్షను విజయవంతంగా చేపట్టి దేశ ఆయుధ శక్తిని ప్రపంచానికి చాటి చూపించారన్నారు. ఆయన చూపిన బాటలో నడవడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

సిఐటియు 18వ అఖిల భారత మహా సభలను జయప్రదం చేయండి

- సిఐటియు నాయకులు

ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిఐటియు నాయకులు

కదిరి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

డిసెంబర్ 31 నుంచి విశాఖపట్నంలో నిర్వహించే సిఐటియు 18వ అఖిల భారత మహా సభలను విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుళు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో సిఐటియు 18వ మహా సభలకు సంబంధించి కరపత్రాలను పట్టణంలోని నిజాంవలి కాలనీలో ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓబుళు మాట్లాడుతూ.. సిఐటియు ఆలిండియా మహా సభలు ఆంధ్ర రాష్ట్రంలో మొదటి సారిగా నిర్వహిస్తున్నామని ఈ మహా సభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను చర్చించి, భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తామని ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోని కార్పోరేట్ శక్తులను అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, బిడి కార్మికులకు సంక్షేమ చట్టం చేయాలని, దేశంలోని కార్మికు లకు కనీస వేతనం అమలు చేయాలని, తీర్మాణాలు చేయబోతా మన్నారు. డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు మహా సభలు నిర్వహిస్తామన్నారు. జనవరి 4న విశాఖ పట్నం మున్సిపల్ గ్రౌండ్‌లో లక్షలాది మంది కార్మికు లకు బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ మహా సభల జయప్రదం కోసం బిడి కార్మికుల నుంచి ఆర్థిక సాయం కోరుతూ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎల్ నరసింహులు, ముస్తక్, బాబజ్‌జాన్, రామ్మోహన్, తాజుద్దీన్, ఫాజిల్, శాంతిబాయ్, నూర్‌జహాన్‌లు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించి జిల్లా ఎస్పీ

ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించి జిల్లా ఎస్పీ

కదిరి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి సంబంధించి ప్రతి యేడాది జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదినంకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడబ ందీగా చేయాలని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ పోలీసు అధికారులకు ఆదేశించారు. గురువారం ఈ నెల 30వ తేదిన జరిగే ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఏర్పాట్లను ఆలయ సిబ్బంది, పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. ముక్కోటి ఏకాదశి రోజున భక్తులకు క్యూ లైన్‌లో ఎటువంటి అసౌకర్యం లేకుండా త్వరితగతిన దైవ దర్శనం అయ్యే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎస్పీతోపాటు డిఎస్పీ శివనారాయణస్వామి, ఆలయ ఉప కమిషనర్ వెండిదండు శ్రీనివాస్‌రెడ్డి, సిఐలు నారాయణరెడ్డి, నిరంజన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

యేసు కృపా మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మనుషుల యొక్క హృదయాన్ని మార్చడానికే యేసుక్రీస్తు లోకానికి వచ్చె ను. జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త: మనషుల యొక్క హృదయాన్ని మార్చడానికే ఏసుక్రీస్తు లోకానికి వచ్చెనన్ని , ఆయన కులాన్ని మార్చడానికి గాని, మతాన్ని మార్చడానికి కానీ రాలేదని జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు, ఏసుకృపా మందిర సంఘ కాపరి నవీన్ కుమార్ తెలిపారు. అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలోని యేసు కృపా మందిరంలో సంఘ కాపరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించి, క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేశారు. లీనా డేబోరా, డి నా జాయిస్ ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంఘ ప్రజ లకు యేసు ప్రభువు శాంతి, సంతోషం, త్యాగం, ప్రేమ, కరుణకు తార్కా ణంగా మనమంతా కులం, మతం, ప్రాంతం,అతీతంగా క్రిస్మస్ పర్వది నాన్ని జరుపుకుంటాము. క్రీస్తు జీవన గమనం, నేటికీ అందరికీ ఆచరణీయం. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంతటి సహనం, అవధుల్లేని త్యాగం, శాంతియుత జీవనం వంటివి మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలు. క్రీస్తు బోధనలు ఎప్పటికీ మనుషుల ందరినీ మంచి మార్గంలో నడిపిస్తాయి.క్రీస్తు సందేశాన్ని అర్థం చేసుకుని అంతా ఐకమత్యంతో మెలుగుతూ.. ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవర చుకోవాలి.లోక రక్షకుడు,సర్వోన్నతుడు,యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ రోజును సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో సంతోషంగా జరుపుకున్నారు. నేను సత్యం గురించి, సాక్ష్యం ఇచ్చు టకు పుట్టితిని, సత్యం అనగా నేను లోకమునకు వెలుగై ఉన్నాను అనేక మంది ప్రజలు చీకటిలో ఉన్నారు. అందరినీ వెలుగులోకి నడిపించడానికి ఈ లోకానికి వచ్చాను, పాపులను రక్షించడానికి ఈ లోకానికి వచ్చాను, దుష్టనిక్రియలను లయం చేయడానికి ఈ లోకానికి వచ్చాను, ప్రతి మనిషిలోని దుష్టత్వమును తీసివేసి ఆశీర్వదించడానికి వచ్చాను, నేను కులాన్ని మార్చడానికి రాలేదు, మతాన్ని మార్చడానికి రాలేదు, మనుషుల యొక్క హృదయాన్ని మార్చడానికి వచ్చాను. నేను ప్రేమ స్వరూపిని, క్షమించువా డును అని ఏసుక్రీస్తు ప్రభువు చెప్పెన్నాన్ని తెలియజేశారు. అనంతరం దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్రైస్తవుల జెరూసలేం యాత్రకు నా వంతు సాయం చేస్తా

క్రిస్మస్ సందర్భంగా నియోజకవర్గ క్రైస్తవులకు ఎమ్మెల్యే హామీపలు - చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

క్రిస్మస్ సందర్భంగా పలు చర్చిల్లో పాల్గొని, కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుబాటి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్ల పల్లవి తదితరులు

అనంతపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి జెరూసలేం యాత్రకు వెళ్లే క్రైస్తవులకు తన వంతుగా సాయం చేస్తానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపాడు. నగరంలోని పలు చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన గురువారం పాల్గొన్నాడు. ముందుగా అరవింద్ నగర్ లోని సీఎస్ఐ చర్చిలో జరిగిన వేడుకలకు హాజరైనతర్వాత సప్తగిరి సర్కిల్లోని ఎస్ఐయూ చర్చి, కోర్టు రోడ్డులోని గ్లాష్ పాల్ చర్చి, రాయల్ ఫంక్షన్ వద్ద ఏజి చర్చి, ఏఎండీ ఫంక్షన్ హాల్ వద్ద ఉన్న కల్వరి గ్రేస్ చర్చి, చంద్రబాబు నగర్ లోని కల్వరి చర్చ్ లలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్ల పల్లవి, టిడిపి నాయకులు పాల్గొన్నారు. క్రైస్తవ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. పాస్టర్లు ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రత్యేకంగా ఆశీర్వదించారు. నగరాభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటిపై ఆ జీసస్ కృప ఉండాలని ఆశీర్వచనాలు అందజేశారు. చిన్నపిల్లలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గతం కంటే ఎక్కువ సంతోషంతో ఈసారి క్రిస్మస్ పండుగ జరుగుతోందన్నారు. దీనికి కారణం గత 12 నెలలుగా పాస్టర్లకు పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనాలు విడుదల చేయడమేనన్నారు. ఒక్కొక్క పాస్టర్ కు 60 వేల రూపాయల గౌరవ వేతనం క్రిస్మస్ కు ఒకరోజు ముందే అందిందన్నారు. రాష్ట్రంలో 8400 మందికి పైగా దీని ద్వారా లబ్ధి జరిగిందన్నారు. ఇదే కాకుండా జెరూసలేం యాత్రకు 60 వేల రూపాయల వరకు ఈ ప్రభుత్వం సాయం చేస్తోందన్నారు. తాను క్రిస్టియన్ అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి ఏ రోజైనా క్రైస్తవుల గురించి ఆలోచించారా అని నిలదీశారు.

కనీసం పాస్టర్లకు కూడా గౌరవ వేతనం ఇవ్వలేకపోయారన్నారు. క్రైస్తవులను జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తే.. ముఖ్య మంత్రి చంద్రబాబు వారికి అన్ని విధాలుగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలు అందిస్తున్నారన్నారు. గతంలో గుంటూరులో 16 కోట్ల రూపాయలతో గత టిడిపి ప్రభుత్వంలో చర్చి నిర్మాణం చేపడితే అది వైసీపీ ప్రభుత్వంలో ఆగిపోయిందన్నారు. ఇప్పుడు మరోసారి కూటమి ప్రభుత్వంలో రూ.10 కోట్లు విడుదల చేసి చర్చి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి జెరూసలేం యాత్రకు వెళ్లే వారికి విమానాలకయ్యే ఖర్చులు తాను ఇస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి